# ప్రకాశం జిల్లా అసాధారణ గజెట్

# PRAKASAM DISTRICT EXTRAORDINARY GAZETTE

గజెట్ నెం:53 | Published Authority | తేది.01-10-2018

## చీరాల పురపాలక సంఘము

14వ ఆర్థిక సంఘ సిఫార్సులు అమలు పై భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ వారు నెం: 13(32) ఎఫ్.ఎఫ్.సి/ఎఫ్.సి.డి/2015-16, తేది.08-10-2015న గల మార్గదర్శకలు జారీచేసినారు. సదరు మార్గదర్శకముల ప్రకారము పనితీరు (పెర్ఫార్మెన్స్) గ్రాంటు పొందు అర్హత సాధించుటకు (1) పనితీరు గ్రాంటు కోరు సంవత్సరమునకు రెండు సంవత్సరముల ముందు వరకు ఆడిట్ చేసిన సాంవత్సరిక లెక్కలు తప్పనిసరిగా దాఖలు చేయవలెను. (2) ప్రతి సంవత్సరము కూడా మునిసిపాలిటి స్వంత ఆదాయ వనరులను పెంపుదల చేసి చూపించవలెను. (3) మంచినీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, ఘన వ్యర్థముల నిర్వహణ మరియు డ్రైనేజి సిస్టం సంబంధించి సేవా స్థాయి ప్రమాణములు (సర్వీసు లెవల్ బెంచి మార్కు) అవార్డు కాలము అనగా 2017-18 నుండి ప్రతి సంవత్సరము నిర్దేశించుకొనిన లక్ష్యములను ప్రజలకు అందుబాటులో నుండునట్లు ప్రచురణ చేయవలెను. తదుపరి ప్రతి సంవత్సరము అనగా 2018-19 నుండి పనితీరు గ్రాంటు పొందుటకు పై తెలిపిన పౌరసేవల సేవా స్థాయి ప్రమాణముపై నిర్దేశించిన లక్ష్యములను చేరుకొనవలసియున్నది.

కావున పై తెలిపిన సేవల పై 2018-19సంవత్సరమునకు నిర్దేశించుకొనిన సేవాస్థాయి ప్రమాణములను అంశముల వారిగా నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరిచి సి.జి.జి. వారికి తేది.12-09-2018న పంపబడినవి సదరు సేవాస్థాయి ప్రమాణములను పరిశీలించి తదుపరి చర్య తీసుకొనవలసినదిగా సి.జి.జి వారు తేది.12-09-2018న తెలియజేసినారు.

పై తెలిపిన సేవా స్థాయి ప్రమాణములను తేది.30-09-2018 లోపు ప్రచురణ చేయవలసివున్నందున కౌన్సిల్ వారు తేది.19-09-2018న గల శ్రీయుత ఛైర్‌పర్సన్ గారి ముందస్తు చర్య నందు సదరు సేవాస్థాయి ప్రమాణములను ఆమోదించియున్నారు.

కావున 2018-19 సంవత్సరమునకు చెందిన సేవా స్థాయి ప్రమాణములను ఈ దిగువ తెలిపిన విధముగా ప్రచురించడమైనది.

COMMISSIONER
CHIRALA MUNICIPALITY